# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 191 | వరంగల్ | శనివారం, 18 ఏప్రిల్ 2026 | పేజీలు : 02







# గోల్డెన్ అవర్ లో ప్రాణాలను కాపాడవచ్చు

**జనగామ, పాలకుర్తి వాణి :** రోడ్ ప్రమాదాల సమయంలో డ్రైవర్లు 'గోల్డెన్ అవర్' మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్షతగాత్రులకు అవసరమైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమం నేపథ్యం లో శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో "గోల్డెన్ అవర్" అంశంపై డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. అలాగే ఏదైనా ప్రమాదాన్ని చూసిన వ్యక్తులు వెంటనే స్పందించి, ప్రాథమిక చికిత్స (CPR) అందించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చన్నారు. ప్రమాదం చేసి పారిపోవడం తీవ్రమైన నేరమని, భారతీయ న్యాయ సంహిత (BNS) ప్రకారం కఠిన శిక్షలు అమల్లో ఉన్నాయన్నారు. ఏసీపీ పండరి చేతన్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మల్లిఖార్జున రావు, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్, వైద్యాధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, ఆటో, లారీ, బస్ డ్రైవర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ఓటింగ్

**సభలో వీగిపోయిన మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు**



- మహిళా రిజర్వేషన్ల అమలుకు ఉద్దేశించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది.
- ఈ బిల్లు ఆమోదానికి 352 మంది సభ్యుల మద్దతు అవసరం కాగా అనుకూలంగా 298 మంది వ్యతిరేఖంగా 230 ఓట్లు పడ్డాయి మొత్తం 528 మంది సభ్యులు ఓటేశారు.
- అధికార ఎన్డీయే మూడింట రెండొంతుల మెజార్టీ సాధించలేకపోవటంతో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది.
- బిల్లు ఆమోదానికి 352 మంది సభ్యుల మద్దతు అవసరం కాగా 298మంది మాత్రమే అనుకూలంగా ఓటు వేశారు 54 ఓట్లు తక్కువగా వచ్చాయి.
- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయినందున డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు, కేంద్రపాలిత ప్రాంతాల బిల్లులను కేంద్రం వెనక్కి తీసుకుంది.
- ఈ మేరకు పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో ప్రకటన చేశారు అనంతరం స్పీకర్ ఓం బిర్లా లోక్ సభను వాయిదా వేశారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# సుస్థిర వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేక దృష్టి

**పాలకుర్తి వాణి, జనగామ :** సుస్థిర వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన (PMDDKY) పథకం అమలుపై కలెక్టర్ టాస్క్ ఫోర్స్ కమిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోనీ, ఉద్యాన శాఖ అధికారి రవి కాంత్, పశుసంవర్ధక శాఖ అధికారి మురళీధర్ రావు, మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, కేవీకే మామ్నూర్ శాస్త్రవేత్త, నాబార్డ్ ఏజీఎం, ఇతర అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామానికి చెందిన గదారి (నక్క) రామయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఐలేని సుధాకర్ రెడ్డి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అన్ని విధాలు అండగా ఉంటామన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి పసులది పోషయ్య, పార్టీ సీనియర్ నాయకులు ఏలూరి కృష్ణమూర్తి, ఆనగంటి సోమ నరసయ్య, నాయిని నర్సిరెడ్డి, వలేపు యాదగిరి, వార్డు సభ్యులు వేల్పుల రేణుక అనిల్ యాదవ్, పార్టీ నాయకులు, కంజర్ల మల్లయ్య, యాకన్నా, పసులది యాకన్నా, బీరెల్లి రవి వర్మ, బీరల్లి పెద్ద నాగయ్య, శ్రీను, వెంకన్న, నర్సయ్య, వేణు, కృష్ణ, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## కళ్యాణ మహోత్సవంలో ఝాన్సీ రెడ్డి సందడి

**దేవరుప్పల, పాలకుర్తి వాణి:** మండల కేంద్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణమహోత్సవం, బండ్లు తిరుగు వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులతో కలిసి ఆమె కార్యక్రమాన్ని ఆస్వాదించారు.



## ఎర్రబెల్లిచే దాత అశోక్ చలివేంద్రం ప్రారంభం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** శ్రీ మహాలక్ష్మి డెకరేషన్ & టెంట్ హౌస్ అధినేత, దయన్న అభిమాని రేపాల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. ఎండాకాలంలో బాటసారుల దాహాన్ని తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం అనేది చాలా మంచి ఆలోచన అన్నారు. గత 11 సంవత్సరాలుగా విజయవంతంగా చల్లటి నీటిని బాటసారులకు అందించడం అభినందనీయమన్నారు.. అనంతరం రేపాల అశోక్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షులు పసునూరి.నవీన్ కుమార్, మాజీ జడ్పిటీసీ పుస్కూరి.శ్రీనివాస రావు, పాలకుర్తి మేజర్ గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ గాదేపాక.కిరణ్ లతో పాటు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, బాటసారులు, మహిళలు పాల్గొన్నారు.





## దళిత రత్న అవార్డు గ్రహీతకు సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, దళిత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ యాక సోమయ్యను ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి గణేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కమ్మగాని ఆంజనేయులు గౌడ్, పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా సోమయ్య 'దళిత రత్న' అవార్డు అందుకొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సోమయ్య నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ.. సోమయ్య గత మూడు దశాబ్దాలుగా దళితులు, పేద వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. యాక సోమయ్య మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి దళిత రత్న అవార్డును ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యాదవ సంఘం మండల అధ్యక్షులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, టౌన్ కార్యదర్శి పన్నీరు వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సంఘీ వెంకన్న యాదవ్ పాలకుర్తి మాజీ ఎంపిటిసి అంగిడి సోమనర్సయ్య, ఎడవల్లి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఉపాధ్యాయుల వినతి పత్రం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** TGEJAC తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మిక, పెన్షకర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న 4 ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వివిధ సంఘాల నేతలు తాసిల్దార్ సరస్వతికి వినతిపత్రం సమర్పించారు. TGEJAC రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం బడుల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన తెలిపారు. రాష్ట్రంలోని 16.26 లక్షల ఉద్యోగులు, 204 సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికులు, పెన్షనర్స్ రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో ఇది నిర్ణయం తీసుకున్నారు. తీర్మానాల మేరకు దశలవారీ ఆందోళనంలో భాగంగా అన్ని మండలాల్లో తాసిల్దారులకు వినతి పత్రాలు సమర్పించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341